క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కందుకూరు: విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా 11కేవీ ఉప్పుచెరువు ఫీడర్ పరిధిలోని జనార్దనకాలనీ, దుర్గమ్మగుడి ప్రాంతం, కోవూరు రోడ్, ఉప్పుచెరువు, ఏకలవ్యనగర్, పాలటెక్నిక్ కాలేజీ, బృందావనం, మాయాబజార్ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ టీవీ నరసింహం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దాతల సహకారం మరువలేనిది

టంగుటూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాతల సహకారం మరువలేనదని డీవైఎం హెచ్ఓ మాధవీలత కొనియాడారు. స్థానిక పీహెచ్‌సీ నుంచి బదిలీపై వెళ్లిన సీహెచ్ఓ వెంకటేశ్వర్లను ఆరోగ్య సిబ్బంది సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా దాతలు రూ.80 వేల విలువైన ఆర్వో ప్లాంటు, కుర్చీలు, ఇన్వర్టర్ బ్యాటరీలు, మైక్‌ను డీవైఎంహెచ్ఓ చేతుల మీదుగా బహూకరించారు. కార్యక్రమంలో వైద్యులు బాలాజీ ఆశోక్, యుడీసీ కిరణ్, సీహెచ్ఓ మాతయ్య, ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా రంగంలో విప్లవానికి శ్రీకారం



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న చైర్మన్ గఫార్, ఎంఈఓలు

కనిగిరి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించి నూతన విప్లవానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మండలంలోని యూపీ పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులు సుమారు 500ల మందికి సోమవారం రెండో విడత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక 8వ వార్డులోని మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో ఎంఈఓలు డీవీ సుబ్బారావు, యు నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, పేదరికంతో ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. నాడు–నేడు పథకంలో ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా వసతులు, సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఐఈఆర్టీలు గోపాలకృష్ణ, మహాలక్ష్మి, సనా వుల్లా, సైమన్, కౌన్సిలర్లు షఫీ ఆజాద్, దాసిరి మురళీ కృష్ణ, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో పథకాలు సాధించాలి



చింతలపాలెం జట్టుకు క్రికెట్ కిట్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల

జరుగుమల్లి: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి విజేతలు జిల్లా స్థాయిలో రాణించాలని ఎంపీపీ బెల్లం నిర్మల ఆకాంక్షించారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా విజేతలు, రన్నర్లకు క్రికెట్ కిట్లు, కప్పులు, మెడల్స్‌ను ఎంపీపీ బహూకరించారు. మండల స్థాయి క్రికెట్ బాలుర విజేత చింతలపాలెం, బాలికల విజేత పచ్చవ, కబడ్డీ విజేత జరుగుమల్లి, బ్యాడ్మింటన్ బాలుర విజేత చింతలపాలెం, బాలికల విజేత వర్ధినేనివారిపాలెం, ఖోఖో బాలుర విజేత కె.బిట్రగుంట, బాలికలు విజేత పచ్చవ, వాలీబాల్ బాలుర విజేత కామేపల్లి, బాలికల విజేత పచ్చవ జట్టును అభినందించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సచివాలయ కార్యదర్శులకు మెమొంటోలు అందజేశారు. ఎంపీడీఓ కె.జలజాక్షి, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రమేష్, ఎంఈఓ నాగేంద్రవదన్, ఆడుదాం ఆంధ్రా మండల కోఆర్డినేటర్ ఎన్‌టీ ప్రసాద్, పీడీలు మురళీమోహన్, కోటేశ్వరరావు, హెప్సీబా, రమేష్, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముగ్గురు కోడిపందెంరాయుళ్ల అరెస్టు

పీసీపల్లి: కోడి పందేల శిబిరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అదుపులోనికి తీసుకున్నారు. ఎస్సై కోటయ్య వివరాల మేరకు.. మండల పరిధిలోని చినవరిమడుగు శివారులో కోడిపందేలు ఆడుతున్నట్లు సమాచారం రాగా పోలీస్‌సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. కోడిపందేలు ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేయగా వారి వద్ద నుంచి 2 కోళ్లు, రూ.3500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా జూదం, కోడిపందేలు, పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు వివరాలు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

మార్మోగిన రామనామస్మరణ



పామూరు సరస్వతీ శిశుమందిర్‌లో ఆలయ ప్రతిష్ఠామహోత్సవం వీక్షిస్తున్న చిన్నారులు



పామూరులో శోభాయాత్రలో పాల్గొన్న యువకులు



పామూరు వాసవీమాత ఆలయంలో శ్రీరామ పూజల్లో పాల్గొన్న కమిటీ, భక్తులు

పామూరు: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో రామ నామ స్మరణతో మార్మోగింది. కోదండరామస్వామి, పట్టాభిరామస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పామూరులో జైశ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర నిర్వహించారు. ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు టీవీలను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కే.వి.రమణయ్య, వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ దరిశి మస్తాన్‌రావు, రెడ్డిసంక్షేమ సంఘం నాయకులు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ సోమిశెట్టి వెంకట నారాయణ, జూజం చిన్నసుబ్బయ్య, యం.గంగరాజుయాదవ్, కొత్తూరి హరగోపాల్, కోటా సురేష్, ఉప్పు మహేంద్ర, ఏల్చూరి కొండలరావు, దరిశి రాజేష్, హిందూ సోదరులు, భక్తులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం సందర్భంగా మండలంలో రామనామస్మరణ మార్మోగింది. బీజేపీ, శ్రీరామ ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సీఎస్‌పురంలో ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమాన్ని వీక్షించేందుకు టీవీలు ఏర్పాటుచేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఇల్లా వెంకట సత్యం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు.

పీసీపల్లి: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని మండలంలో అన్ని గ్రామాల్లో రామనామస్మరణ మార్మోగింది. మల్లేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు పలుకూరి సుబ్బారావు ఆధ్వర్యంలో భక్తులు శ్రీరామనామ సింధూర జెండాలతో రామనామసంకీర్తనతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. గోపవరపువారిపల్లిలోని రామాలయంలో కూడా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

హనుమంతునిపాడు: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని మండలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షతలను గ్రామాల్లో గ్రామోత్సవంనిర్వహించి పంపిణీ చేశారు. రామ మందిరాల్లో ప్రత్యేక పూజలు చేసి జైశ్రీరాం అంటూ నిదాలు చేశారు.

శ్రీరామునికి ప్రత్యేక పూజలు

సింగరాయకొండ: అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం రైల్వేస్టేషన్ రోడ్డులోని కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా, శ్రీరామ నామ పారాయణం నిర్వహించి, 108 మంది మహిళలతో పంచహారతులు ఇప్పించారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ గోడలపై శ్రీరామ నామాన్ని ముద్రించారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

కనిగిరి రూరల్: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని పట్టణం, మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని రామాలయం వీధిలోని రామదేవస్థానం వద్ద సీతారాముల సామూహిక కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. విష్ణు సహస్ర నామ పారాయణం, కల్యాణోత్సవం, విశిష్ట పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీతారామచంద్రుల గ్రామోత్సవంలో మహిళలు ప్రమీదలతో పాల్గొన్నారు. స్థానిక షిర్డీ సాయిబాబా దేవస్థానంలో రామచంద్రుల వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠామహోత్సవం పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఇమ్మడి చెరువులోని రామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరామచంద్రులకు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సాయిబాబా దేవస్థానంలో రామచంద్రులకు ప్రత్యేక పూజలు



రామాల దేవస్థానం వద్ద కళ్యాణోత్సవం



గ్రామోత్సవ ర్యాలీ



ప్రమిదలతో మహిళలు



ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు



ప్రసాదాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు, భక్తులు



భజనలు చేస్తున్న మహిళలు



పీసీపల్లిలో శ్రీరామనామంతో ర్యాలీ



నందనవనంలో అక్షతలతో ఊరేగింపు



గోడలపై శ్రీరామ నామాన్ని ముద్రిస్తున్న భక్తులు

పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

● డిప్యూటీ కలెక్టర్ నారదముని

టంగుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కుల గణన సర్వే పారదర్శకంగా చేయాలని డిప్యూటి కలెక్టర్, కొండపి నియోజకవర్గ ప్రత్యేకాధికారి నారదముని ఆదేశించారు. మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో కుల గణన సర్వేను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. 92 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుట్టిందన్నారు. గణన సమయంలో అందుబాటులో లేనివారు తమ కుల సమాచారాన్ని ఆయా సచివాలయాల్లో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రత్న జ్యోతి, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కులగణన సర్వే పారదర్శకంగా పకడ్బందీగా చేయాలని తహసీల్దార్ పుల్లారావు సిబ్బందికి సూచించారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, పెద్దగొల్లపల్లి సచివాలయాల పరిధిలో జరుగుతున్న కులగణన సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులగణనకు ఇళ్ల వద్దకు వచ్చిన సర్వే సిబ్బందికి సర్వేకు సంబంధించిన అన్ని వివరాలు చెప్పి సహకరించాలన్నారు. హౌసింగ్ ఏఈ కొండయ్య, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పామూరు: కులగణన సర్వేలో సచివాలయ సిబ్బంది పారదర్శకంగా, పకడ్బందీగా కుటుంబ వివరాలు నమోదు చేయాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని చట్టుమడుగు, చిలంకూరు, వీరభద్రాపురంతోపాటు పలుగ్రామాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు నిర్వహిస్తున్న కుల గణన సర్వేను ఎంపీడీఓ శ్రీనివాసులు పర్యవేక్షించారు. కులగణన వివరాలను ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేసే ప్రక్రియలో సచివాలయ సిబ్బంది ఎలాంటి అవకతవకలు, పొరపాట్లు చోటుచేసుకోకుండా సక్రమంగా నమోదుచేయాలన్నారు. నిర్దేశిత గడువు లోగా సర్వే పూర్తి చేసేలా కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు.

పకడ్బందీగా, పారదర్శకంగా కులగణన సర్వే

సీఎస్‌పురం(పామూరు): కులగణన సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. సీఎస్‌పురంలో జరుగుతున్న కుల గణన సర్వేను ఆయన సోమవారం తహసీల్దార్ షేక్.నాగూర్ మీరాతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కులగణనకు సంబంధించి ఆన్‌లైన్ యాప్‌లో వివరాలు నమోదుచేసే ప్రక్రియలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. కులగణన సర్వే పూర్తయ్యే వరకు ఒకే సెల్‌ఫోన్‌ను వినియోగించాలని, మొబైల్‌ఫోన్ మార్చకూడదన్నారు. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం వహించినా, పొరపాట్లకు తావిచ్చినా చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయంలో ఫ్రీహోల్డ్ పట్టాల పంపిణీ, అర్హుల ఎంపికపై తహసీల్దార్, వీఆర్ఓలతో సమావేశం నిర్వహించి ఫ్రీహోల్డ్ పట్టాల కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసేలా కార్యాచరణ పూర్తిచేయాలని సూచించారు.

కనిగిరి రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో అందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని పలు సచివాలయాల పరిధిలో చేపట్టిన కుల గణన సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ కుల గణన సర్వేకు అందరూ సహకరించాలని తెలిపారు. అధికారులు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అడ్మిన్ సునీల్, సచివాలయ సిబ్బంది, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.



జమ్ములపాలెంలో కులగణన సర్వేను పరిశీలిస్తున్న నారదముని



కనిగిరిలో కులగణన సర్వేను పరిశీలిస్తున్న చైర్మన్ గఫార్



తిమ్మారెడ్డిపల్లిలో కులగణన సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ పుల్లారావు



చట్టుమడుగులో కులగణనను పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ



సీఎస్‌పురంలో సర్వేను పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ

కలెక్టర్, ఎస్పీలను కలిసిన దద్దాల



కలెక్టర్‌కు బోకే అందజేస్తున్న దద్దాల నారాయణ, ఇతర నేతలు



ఎస్పీ మలికాగర్గ్‌కు బోకే అందజేస్తున్న నేతలు

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ సోమవారం కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ శ్రీనివాసులు, ఎస్పీ మలికాగర్గ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ అత్యాల జవన్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, నేతలు ఓకేరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, మూల గోపాల్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి సిద్ధారెడ్డి, ముద్దా బాబు, కత్తి యోగి యాదవ్, పిల్లి లక్ష్మీనారాయయరెడ్డి, వీరంరెడ్డి బాబు తదితరులు ఉన్నారు.

గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి



టోల్ ప్లాజా వద్ద మంత్రి సురేష్‌తో వరికూటి అశోక్‌బాబు



సింగరాయకొండలో వైఎస్సార్ సీపీ నేత సుల్తాన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సురేష్


సింగరాయకొండ: మండలంలో సోమవారం పలు కార్యక్రమాల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. సోమరాజుపల్లి పంచాయతీ పకీరుపాలెంలో జిల్లా బీసీ సెల్ సెక్రటరీ షేక్ సుల్తాన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో, సింగరాయకొండ ఎంపీటీసీ–3 షేక్ షకీల మస్తాన్ కుమారుడు మెయిన్, చష్మి వివాహ వేడుకలో మంత్రి, వరికూటి పాల్గొన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ షేక్ నౌషాద్ తండ్రి మాజీ వార్డుమెంబర్ సికిందర్ బాషా అంత్యక్రియల్లో, సింగరాయకొండ ఎంపీటీసీ–3 షేక్ షకీల మస్తాన్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, యన్నాబత్తిన కార్తీక్, జిల్లా మైనారిటీ సెల్ ప్రదాన కార్యదర్శి షేక్ కరీం, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, షేక్ సలీం, పాకనాటి సుబ్బారెడ్డి, పఠాన్ రియాజ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వరికూటి

టంగుటూరు: టంగుటూరు టోల్ ప్లాజా వద్ద మంత్రి ఆదిమూలపు సురేష్‌ను బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆనం సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి మన్నం వెంకయ్య, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, నాయకులు దుగ్గిరాల పేర్రాజు, కసుకుర్తి నవీన్, కొమ్ము కోటేశ్వరరావు, దినేష్, మొలకలపల్లి సీతారామయ్య, పాటిబండ్ల కమలాకర్, సనగర కోటి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

టంగుటూరు: వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు సంభవించవని టోల్ ప్లాజా ప్రాజెక్టు ఇన్‌చార్జి శివకుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక టోల్ ప్లాజా వద్ద సోమవారం 35వ రోడ్డు భద్రదా మాసోత్సవాల అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవగాహన కార్యక్రమాలు ఫిబ్రవరి 14 వరకు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ సాంబశివరావు, పీఆర్వోలు నరసింహరావు, చక్రవర్తి, నాగేశ్వరరావు, వెంకట శివప్రసాద్, అధికారులు విజయ భాస్కర్, సోయబ్ ఖాన్, ఆనందు బీజరాజు సింగ్, చక్రవర్తి, ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది